## సీఎం కేసీఆర్‌కు జీడిపల్లి రైతుల మద్దతు



ఎఫ్‌డీసీ చైర్మన్‌ను కలిసిన జీడిపల్లి రైతులు

మనోహరాబాద్, నవంబర్ 28 : రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాను ప్రవేశపెట్టి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన కేసీఆర్ సార్‌నే గెలిపించుకుంటామని మనోహరాబాద్ మండలం జీడిపల్లి రైతులు అన్నారు. కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు లతాగణేశ్, కృష్ణవేణి బాలకృష్ణల ఆధ్వర్యంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని మంగళవారం కలిశారు. మూడో సారి హ్యాట్రిక్ ముఖ్య మంత్రిగా కేసీఆర్‌ను గెలిపించుకుంటామని మద్దతు తెలిపారు.



మనోహరాబాద్ మండలం రామాయిపల్లి నుంచి మంగళవారం సీఎం కేసీఆర్ సభకు తరలివెళ్తున్న రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూ పతి రెడ్డి, రాష్ట్ర నాయకుడు శేఖర్‌గౌడ్ తదితరులు.

-మనోహరాబాద్, నవంబర్ 28

## చేగుంట, నార్సింగిలో ఇంటింటా ప్రచారం



నార్సింగి మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు కత్తి కార్తీకగౌడ్, నేతలు

చేగుంట, నవంబర్ 28: దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం చేగుంట, నార్సింగి మండలాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని కర్నాల్‌పల్లి, నార్సింగిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి గ్రామంలోని మహిళలు,నాయకులు,యువకులు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలరాం బాబు, ఎంపీటీసీ ఆకుల సుజాతామల్లేశంగౌడ్, వంటరి అశోక్‌రెడ్డి, జనగామ రాములుగౌడ్, వంటరి కొండల్‌రెడ్డి, కానుగంటి లచ్చయ్య, వంటరి మహిపాల్‌రెడ్డి, చింతాకుల శేఖర్, బాల్‌శివ, లేకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



మంగళ వారం ప్రచారంలో మెదక్‌లోని రాందాస్ చౌరస్తాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి



మంగళ వారం హత్నూరలో నిర్వహించిన రోడ్డుషోలో మాట్లాడుతున్న నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

# ఎన్నికల ప్రచారానికి తెర

- మూగబోయిన మైకులు
- మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులకు జనం నీరాజనం
- సీఎం సభలు, మంత్రుల రోడ్‌షోలతో గులాబీ శ్రేణుల్లో జోష్
- మెదక్‌లో పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్‌లో సునీతారెడ్డిల గెలుపు ఖాయం

మెదక్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : దాదాపు 25 రోజుల పాటు హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారపర్వానికి తెరపడింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకల్లా ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ముగియడంతో ఇక అభ్యర్థులు పోల్ మెనేజ్‌మెంటు సెట్టింగ్‌ల ప్రక్రియలపై దృష్టి సారించారు.

### జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులకే జన నీరాజనం

మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల పరిధిలో ఈ దఫా జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలతో సహా మొత్తం 24 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరిక్షించుకునేందుకు బరిలోకి దిగారు. ఇందులో మెదక్ నియోజకవర్గానికి సంబంధించి అత్యధికంగా 13 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, నర్సాపూర్ నియోజకవర్గంలో 11మంది తమ అదృష్టాన్ని పరిక్షించుకోనున్నారు. మెదక్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖయామని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పక్ష పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పలు పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థులు అభ్యర్థిస్తున్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ఏ గ్రామంలోకి వెళ్లినా ప్రజలు, మహిళలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మహిళలు శపథం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లోని కుల సంఘాల నాయకులు పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతు పలికారు. నర్సాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

### సీఎం సభలు, మంత్రుల రోడ్‌షోలతో గులాబీ సైన్యంలో ఫుల్ జోష్

మెదక్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ సూపర్ హిట్ కావడం గులాబీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపింది. ఎనలేని ఉత్సాహంతో నియోజకవర్గం నలుమూలల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు, మహిళలు తరలిరావడం చూసి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మూడో సారి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని చర్చించుకోవడం కనిపించింది. మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు పెద్ద సంఖ్యలో ఈ సభకు తరలివచ్చి గ్రాండ్ సక్సెస్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ మెదక్‌లో నిర్వహించిన బహిరంగ సభలకు రెండు సార్లు వచ్చారు. ప్రతి సారి మెదక్ ఎమ్మెల్యే పద్మ నా బిడ్డ అని, పద్మను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సీఎం కేసీఆర్ ప్రసంగించడంతో గులాబీ శ్రేణుల్లో, ప్రజల్లో, మహిళల్లో జోష్ నింపింది. ఇప్పటికే మెదక్‌ను జిల్లా కేంద్రం ఏర్పాటైంది.. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయి. మెతుకు సీమ చిరకాల వాంఛైన మెదక్‌కు రైల్వేలైన్ వచ్చింది. మెడికల్ కళాశాల మంజూరైంది. ఇక మిగిలింది మెదక్‌కు రింగ్ రోడ్డు. అది కూడా ఇచ్చే బాధ్యత నాదే అని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకం వచ్చింది. ఇదిలావుండగా నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతారెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో మంత్రిగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నాయకురాలు సునీతారెడ్డి అని ఇప్పుడు కూడా ఆమెను గెలిపించుకుంటామని బీఆర్ఎస్ శ్రేణులు అంటున్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణతో పాటు బీఆర్ఎస్ నేతలు గాలి అనిల్ కుమార్, సింగాయిపల్లి గోపిలు బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. నర్సాపూర్ పట్టణంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో ఇక గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న మండలాధ్యక్షుడు బాబుల్ రెడి, బీఆర్ఎస్ శ్రేణులు

## అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

### తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్

తూప్రాన్, నవంబర్ 28 : తూప్రాన్‌లో జరిగిన అభివృద్ధిని చూసి అఖండ మెజార్టీతో గెలిపించాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ అన్నారు. సోమవారం తూప్రాన్ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గజ్వేల్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్లారు. తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన తూప్రాన్ అభివృద్ధి మన కండ్ల ముందే కనిపిస్తుందన్నారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, బూత్ ఇన్‌చార్జులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎంపీపీ స్వప్నా వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు